TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం

ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి

జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 155 | శుక్రవారం, జూన్ 26, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

ARK MEDIA SUBSCRIBE

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు

# పల్స్ పోలియో





**0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి**

**నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి**

**ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రలు, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం పోస్టర్ల ఆవిష్కరణ**

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ –25**

ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియో పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్. అధికారులు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు. 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలని, ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్ధన సమయంలో, నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పిల్లలకు వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు.


**నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి**

జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,33,695 మందికి జూలై (వచ్చే నెల) 13వ తేదీన వేస్తారని, అదే నెల 20వ తేదీ వరకు ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి అందేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని పూర్తి చేసి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

**వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలి**

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అన్ని ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**నేటి ప్రభాతదర్శిని కరీంనగర్ జూన్ 25 :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లావ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు (సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాలు, ప్రహరీ, కిచెన్ షెడ్లు) వేగవంతం చేసి వెంటనే ఈనెల 30 లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈజీఎస్ పెండింగ్ పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈజీఎస్ కింద మంజూరైన పనులు సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ గడువు తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలన్నారు. మంజూరైన పనులు ఆపకుండా తక్షణం గ్రౌండింగ్ చేసి ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న పనుల వివరాలు ఏఈలని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మస్టర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్డిఓ గీత, పంచాయతీరాజ్ ఈఈ జనార్ధన్, అదనపు డీఆర్డీఓలు, జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ల పంచాయతీరాజ్ డీఈలు, 15 మండలాల ఏఈలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజ్యం**

**రాజన్న సిరిసిల్ల, జూన్ 25 (నేటి ప్రభాతదర్శిని):**

పెద్దూరు ఎంజేపీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో "మత్తు పదార్థాలు మరియు నిషేధిత మాదకద్రవ్యాల నివారణ" అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. జూన్ 26 అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాలు శరీరానికి ఎలాంటి పోషకాలు అందించవని, అవి కేవలం మెదడు మరియు కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి మనిషిని మత్తులోకి నెట్టేస్తాయని తెలిపారు. గంజాయి, సిగరెట్, మద్యం వంటి పదార్థాలకు అలవాటు పడటం వల్ల విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతాయని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూ రంగా ఉండి విద్యపై దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## రామగుండం అభివృద్ధి పనుల్లో జాప్యం సహించేది లేదు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి**

**పెద్దపల్లి, జూన్ 25 (నేటి ప్రభాతదర్శిని):**

రామగుండం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను హెచ్చరించారు. మంజూరైన ప్రతి పనిని వేగంగా క్షేత్రస్థాయిలో ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి రామగుండం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా ఖనిజ నిధిలో నిధుల కొరత లేకపోయినా స్మశానవాటికలు, మహిళా శక్తి భవనాలు, విద్యాసంస్థల అభివృద్ధి, తాగునీటి పనుల్లో ఆశించిన పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ అధికారి రోజువారీగా పనులను పర్యవేక్షించాలని, జూలై రెండో వారానికల్లా మెజారిటీ అభివృద్ధి పనులకు భూమిపూజ పూర్తిచేయాలని స్పష్టం చేశారు. చిన్నపాటి పనులు కూడా ఏడాది గడిచినా పూర్తికాకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. రెండు పడకగదుల ఇళ్లకు సంబంధించి విద్యుత్, మలినజల ట్యాంకులు, తాగునీటి వంటి మౌలిక వసతులను వారంలోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ గృహాలు, విద్యాసంస్థల పనులు, అంతర్గత సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. రామగుండంలో సుమారు రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ఇంకా కాగితాలకే పరిమితమై ఉన్నాయని, వెంటనే అమలు దశకు తీసుకురావాలని అన్నారు. నగర పరిశుభ్రత, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్, బ్లాక్‌స్పాట్‌ల నివారణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, పురపాలక అధికారులు పాల్గొన్నారు.



# తాడ్కోల్ గ్రామంలో S.I.R కార్యక్రమానికి శ్రీకారం



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలో S.I.R (Special Intensive Revision – ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం ను గురువారం గ్రామ సర్పంచ్ అంతే రమేష్ బిఎల్వలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అందె రమేష్ కుమార్ మాట్లాడుతూ, S.I.R అనేది ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడానికి,ఓటరు వివరాలను సరిచేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగకరమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని, ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ అధికారులు సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్ లో వివరాలను నమోదు చేసుకున్న ప్రభుత్వ సలహాదారు పోచారం





**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి :**


బాన్సువాడ మండలం పోచారం గ్రామంలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ౦అతీ లో తన స్వగ్రామం పోచారంలో నిర్వహించిన ఓటు సవరణ నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను,కుటుంబ సభ్యుల వివరాలను దీూా కు అందించి ఓటు నమోదు చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా పోచారం ప్రజలకు ఓటు నమోదు, సవరణల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అర్హుడు తప్పనిసరిగా తన పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ =ఋూ రవీందర్ రెడ్డి బాన్సువాడ తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్ బాన్సువాడ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ చాక్లెట్ వేరే వాళ్ళకి ఇచ్చిన, తీసుకున్న నేరమే

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి

**నేటి ప్రభాతదర్శిని జనగామ జూన్ 25 :**

జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ జనగాం కోర్టు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ జనగామలో మాదక ద్రవ్యాల పై పాఠశాల లోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఏ రూపంలోనైనా ఉండవచ్చు ఉదాహరణకు చాక్లెట్స్, ఈ చాక్లెట్స్ ను అపరిచితుల దగ్గర నుంచి తీసుకో రాదు, అలాంటి డ్రగ్ చాక్లెట్ అది మనం వేరే వాళ్ల దగ్గర నుంచి తీసుకున్న,మన దగ్గర ఉంచుకున్న,వేరే వాళ్ళకి ఇచ్చిన నేరమే అని అన్నారు. అలాంటివి ఎవరి దగ్గరైనా ఉన్నవి అని తెలిసిన ఉపాధ్యాయులకు చెప్పండి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ చర్చ్ కుమార్ రెడ్డి శశి గారితో పాటు జనగామ పోలీస్ సిఐ సత్యనారాయణ రెడ్డి గారు,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వీ రవీంద్ర , స్కూల్ స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్ గారు,పి ఎల్ వి జితేంద్ర గారు, బి శేఖర్ పాల్గొన్నారు.



# ఊర పండగ అమ్మవార్ల గద్దెలను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





## అదనపు గద్దె నిర్మించేందుకు కసరత్తు

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 26 :**

ఆషాఢ మాసంలో ఘనంగా నిర్వహించే ఊర పండుగ అమ్మ వార్ల గద్దెలను భక్తుల సౌకర్యార్థం మార్పులు చేస్తున్నట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మీడియాకు తెలిపారు, సర్వ సమాజ్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం నిజామాబాద్ నగరంలోని ఖిల్లా ప్రాంతంలో గల అమ్మ వార్ల గద్దెలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరిశీలించారు, ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు దేవుళ్ళు దూరం నుంచి కూడా కనపడేలా గద్దెల ఎత్తును పెంచుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా ఒక అదనపు గద్దెను కూడా నిర్మించేందుకు తాను కసరత్తు చేస్తున్నట్లు, ఈ యొక్క నిర్మాణ కార్యక్రమం పనులను త్వరలోనే ప్రారంభించి ఊర పండుగ వరకు ఈ యొక్క నూతన అమ్మ వార్ల గద్దెలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ మీడియాకు తెలిపారు. కాగా ఈ యొక్క గద్దెల వద్దకు నిజామాబాద్ నగరానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని ఈ సందర్భంగా వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అదనపు గద్దె నిర్మాణం కూడా చేపట్టాలని తాను నిర్ణయించినట్లు అదేవిధంగా ఈ యొక్క గద్దెల చుట్టూ మొరం కూడా వేసి ఆ ప్రాంతం మొత్తం చదును చేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే చెప్పారు, అనంతరం ఈ విషయంపై ఊర పండుగ సర్వసమాజ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ప్రతి సంవత్సరము ఊర పండుగను ఆషాఢమాసం మూడవ ఆదివారము రోజు నిర్వహిస్తాము కానీ ఈసారి అదే రోజు సంకటహర చతుర్థి రావడంతో ఆరోజు ఊర పండుగా నిర్వహించేది లేనిది త్వరలోనే తమ సర్వ సమాజ కమిటీ నిర్ణయిస్తుందని సర్వ సమాజ కమిటీ జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వర్ పేర్కొన్నారు, ఇంకా ఈ సందర్భంగా సర్వసమాజ్ కమిటీ సభ్యులు అమ్మ వార్ల నూతన గద్దె నిర్మించడానికి తన సహాయ సహకారాలు అందిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ సందర్భంగా జరిగిన ఈ యొక్క గద్దెల పూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తో పాటు సర్వసమాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వర్ రామ్మూర్తి గంగాధర్ స్థానిక కార్పొరేటర్ మల్కాయ్ మహేందర్, మున్నూరు కాపు సంఘం గాజుల్ పేట అధ్యక్షుడు కోరడి కిరణ్ లక్ష్మీనారాయణ కోరాడి నడిపి నరసయ్య మను బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రవీందర్ రాజేందర్ లింబాద్రి సంతోష్ సాయినాథ్ జితేందర్ బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ బంటు ప్రీతి ప్రవీణ్ జ్యోతి మురళి , కల్పే అర్చన చిరంజీవి, మాజీ కార్పొరేటర్ బాలకిషన్ ఇతర స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ ఎమ్మెల్యేకు యెన్యుమరేషన్ పత్రాలను అందించిన సర్ (ఎస్ఐఆర్) సర్వే బి ఎల్ వోలు

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 26 :**

సర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా మొదటి రోజు ఎన్యుమరేషన్ పత్రాలను సంబంధిత బి ఎల్ ఓ సునీత అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణకు మరియు వారి కుటుంబ సభ్యులకు అర్బన్ ఎమ్మెల్యే నివాసంలో సర్ ఏ న్యూమరేషన్ పత్రాలను అందించారు, ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు, అదేవిధంగా సంబంధిత బి ఎల్ వో లు నిజామాబాద్ నగరంలోని ప్రతి ఇంటికి చేరుకొని సర్ సర్వే పత్రాలను అందజేస్తారని, ఆ యొక్క పత్రాలను పూర్తి చేసి తిరిగి ఆయా సంబంధిత బిఎల్ఓ లకు నిజామాబాద్ నగరంలోని ప్రతి ఇంటి కుటుంబ సభ్యులు అందజేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ యొక్క సర్ ప్రక్రియ అనేది సుమారుగా గత 20 ఏళ్ల కింద జరిగిందని ప్రస్తుతము మళ్లీ ఈ యొక్క సర్వేను భారత ప్రభుత్వము దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని ఈ విధంగా మళ్లీ జరుగుతున్న ఈ యొక్క సర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో ప్రతి ఒక్క భారత పౌరుడు పాల్గొని, ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కలిగి ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే హితవు పలికారు, అదే విధంగా ఈ యొక్క సర్ ప్రక్రియ నిర్వహించే బిఎల్ఓ లను నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా సంబంధిత అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సర్(ఎస్ ఐ ఆర్) ఏ న్యూమరేషన్ పత్రాలు సంబంధిత బి ఎల్ ఓల ద్వారా నిజామాబాద్ నగర ప్రజలందరికీ అందే విధంగా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ మీడియాకు వెల్లడించారు, ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.







# శబరిమలకు సైకిల్ యాత్ర

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సువర్ణ భూమి శబరిమల మహా పాదయాత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గురు వినయ్ స్వామి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం బాన్సువాడ నుంచి ప్రారంభమైన మహా సైకిల్ యాత్రకు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జెండా ఊపి ఘనంగా శ్రీకారం చుట్టారు. భక్తి, నిబద్ధత, సంకల్పం కలయికగా ప్రారంభమైన ఈ యాత్ర శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో విజయపథంలో ముందుకు సాగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మాలధారణ స్వాములు, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.